ఫణిగిరి కాలనీలోని షిర్డీసాయిబాబా దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో రుపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సిటీ సిట్ జాయింట్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగానాథ్. చిత్రంలో ఫణిగిరి కాలనీ సాయిబాబా దేవాలయం ట్రస్ట్ చైర్మన్ ఎన్.శ్రీనివాస్ నాయుడు, తదితరులు – ఎల్బీనగర్, డిసెంబర్ 26

ఎల్బీనగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, షిర్డీసాయిబాబా దేవాలయ ప్రాంగణంలో దత్త జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుంటి లక్ష్మణ్, ఈవో ప్రేంకుమార్, పూజారి డాక్టర్ పండరి శివశంకర శాస్త్రి, మదన్‌మోహన్‌రావుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు – ఎల్బీనగర్, డిసెంబర్ 26

మొగుళ్లపల్లి యువసేన ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదాన్ని వడ్డిస్తున్న తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా. – ఎల్బీనగర్, డిసెంబర్ 26

నాగోలు చౌరస్తాలో సీపీఐ పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, రామనారాయణ, బొడ్డుపల్లి కృష్ణ, శేఖర్‌రెడ్డి ప్రవీణ్‌కుమార్ తదితరులు – ఎల్బీనగర్, డిసెంబర్ 26



సాయి అనురాగ్ కాలనీలోని కావ్య ఎవెన్యూకు చెందిన గ్రంథి కిశోర్ తన కుమారుడి విహాన్ ఆర్య ఉపనయనం సందర్భంగా ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు రూ.30వేల చెక్కును విరాళంగా అందజేశారు – ఆర్కేపురం, డిసెంబర్ 26

నేటి నుంచి ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

మహేశ్వరం, డిసెంబర్ 26: నేటి నుంచి మహేశ్వరంలోని తుమ్మలూరు రోడ్డు సమీపంలో మావురాల ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ చేస్తున్నామని సర్పంచ్ కర్రోళ్ల ప్రియాంక రాజేశ్ తెలిపారు. 29న ఉదయం 8.41గంటలకు శుక్రవారం ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, డిసెంబర్ 26: రైతుబజార్ వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ జామ్ సమస్య సత్వర పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హయత్‌నగర్ డివిజన్‌లోని కమలానగర్ కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న సమావేశానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు బజార్ వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో త్రీవ ట్రాఫిక్ ఇబ్బందులపై చర్చించామన్నారు. ట్రాఫిక్ సమస్య నియంత్రణ కోసం రైతు బజార్ వద్ద వ్యాపారులను, కాలనీవాసులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న డీసీపీ సాయిశ్రీ

ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ఆర్కేపురం, డిసెంబర్ 26: ప్రజలు తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ తెలిపారు. రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోమ్‌లో కామినేని, తేజస్విని హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డీసీపీ సాయిశ్రీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి ప్రజలు జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం వృద్ధులకు బీపీ, ఘగర్, జనరల్ ఫిజీషియన్ తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓల్డేజ్ హోమ్ నిర్వాహకులు పెద్ది శంకర్, వెంకటేశ్వర్‌రెడ్డి, విజయనేత, మీర్యాంబాబు, రాంమూర్తి, శివనేత, ఉపేందర్ రెడ్డి, మల్లేశం గౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరులో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్‌రెడ్డి

కందుకూరు, డిసెంబర్ 26 : ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని సమావేశపు హాల్‌లో కందుకూరు, మహేశ్వరం మండలాల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6గంటల వరకు ఐదు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించాలని తెలిపారు. గ్రామ సభలు ప్రతి రోజు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు.. అనంతరం మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 6గంటల వరకు గ్రామ సభలు నిర్వహిస్తామని చెప్పారు. ఎంపీడీవో వెంకట్ రాములు, తాసీల్దార్ గోపాల్, ఎంపీవోల ఆధ్వర్యంలో మూడు టీంలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సూరజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల వివరాలు..

- ఈనెల 28వ తేదీన ముచ్చర్ల, దెబ్బడగూడ, నేదునూరు, పులిమామిడి, తిమ్మాపూరు, రాచులూరు.
- 29న దాసర్లపల్లి, దాసర్లపల్లి తండా, బాచుపల్లి, చిప్పలపల్లి, బేగంపేట్, లేమూరు,
- 30న ఆకులమైలారం, గుమ్మడవెల్లి, కొత్తగూడ, జైత్వారం, సరస్వతిగూడ, అగర్ మియగూడ.
- జనవరి 2న కందుకూరు, అన్నోజిగూడ, దన్నారం, మురళీనగర్, మాదాపూర్, బైరాగిగూడ.
- 3న సార్లరావులపల్లి, కొత్తూరు, గూడూరు, పెద్దమ్మ తండా, దావుద్‌గూడ తండా.
- 4న కొలనుగూడ, బైరాగిగూడ, కటికపల్లి, మీర్‌ఖాన్‌పేట్, జబ్బారుగూడలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎల్బీనగర్, ఆర్కేపురం పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఆర్కేపురం, డిసెంబర్ 26: ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం, శ్రీ రామకృష్ణాపురం డివిజన్ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా రూపొందించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం ఆ సంఘం క్యాలయంలో ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు పున్న గణేశ్ నేత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాప్రా భావనా రుషి సహకార గృహ నిర్మాణ సంఘం చైర్మన్ సీత ఆంజనేయులు, చందూర్ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశమ్ నేత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రామునేత, రఘురాంనేత, లక్ష్మీనారాయణ, రమేశ్ నేత, గౌరవ అధ్యక్షులు కౌకుంట్ల రవితేజ, జగన్నాథమ్, విశ్వేశ్వర్, రవీందర్, వెంకటేశమ్, సూర్యకాంత్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఎల్బీనగర్ పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పున్న గణేశ్ నేత తదితరులు

భక్తి శ్రద్ధలతో గోదా రంగనాథ స్వామి ధనుర్మాసోత్సవాలు

మన్సూరాబాద్, డిసెంబర్ 26: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధి శ్రీసాయి నగర్ కాలనీలోని దుర్గాదేవి ఆలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న గోదా రంగనాథ స్వామి ధనుర్మాసోత్సవాలు మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ గణేశ్ యాదవ్, పురోహితులు బాలమురళి శర్మ, యాదగిరి, హనుమంత్‌రావు, రవిమురళి, రమణామూర్తి, కృష్ణమూర్తి, రమేశ్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గురు దత్తాత్రేయ జయంతి వేడుకలు

అల్కాపురి శృంగేరి శంకర మఠంలో మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్కేపురం, డిసెంబర్ 26 : మహావిష్ణువు అంశతో జన్మించిన అవతారమూర్తి దత్తాత్రేయుడని శృంగేరి శంకర మఠం బ్రాంచ్ హెడ్ క్రొవ్విడి శ్రీనివాస్ తెలిపారు. ఆర్కేపురం డివిజన్ అల్కాపురిలోని శృంగేరి మఠం ఆధ్వర్యంలో శ్రీగురు దత్తాత్రేయ జయంతి మహోత్సవాల సందర్భంగా మంగళవారం గురు దత్తాత్రేయ జయంతి వేడుకలను నిర్వహించారు. ఏడు రోజులుగా గురు చరిత్ర పారాయణం నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా స్వామివారికి 108 నదుల జలాలలో అష్టోత్తర శత కలశాభిషేకం చేశారు. అనంతరం మూలమంత్ర హోమం, మహా పూర్ణాహుతి, మంగళనీరాజం, శ్రీగురు దత్తాత్రేయ స్వామి వారికి పాదుకా సహస్రనామార్చాన, శ్రీశారద అమ్మవారికి భక్తులచే కుంకుమార్చన నిర్వహించారు. వేద పండితులచే చదుర్వేద పారాయణం చేశారు. రుద్ర పారాయణం, వేద పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విశ్వనాథ శోభనాద్రి, ఎడవల్ల సూర్యనారాయణ, గౌరీ భాస్కర్, సూరి వ్యాస కుమార్, సుధాకర్‌శర్మ, శోభనాద్రి, మోహర్‌శర్మ, శివరామకృష్ణ, మణిశ్రీ, సురేంద్రనాథ్, భాస్కర్‌వర్మ పాల్గొన్నారు.